జాతకం

వివాహమా.. ఉద్యోగమా.. ఏది ముందు?

పేరు: కట్రెడ్డి ప్రభాకర్ రావు
పుట్టినతేది: 09-07-1986
సమయం: తెల్లవారుఝామున 4 గంటలకు
జన్మస్థలం: నిడదవోలు (పశ్చిమగోదావరి జిల్లా)
ప్రశ్న: నాకు ఉద్యోగం కన్నా ముందు పెళ్ళి అవుతుందా లేక ఉద్యోగంలో స్థిరపడ్డాక పెళ్ళి అవుతుందా? నా రాశి ఏమిటి? దగ్గరి సంబంధం కుదురుతుందా లేక దూరం సంబంధం కుదురుతుందా? అసలు నా పెళ్ళి ఎప్పుడు జరుగుతుంది. దయచేసి తెలియజేయగలరు.

2013 నుంచి 2014 లోపల వివాహానికి అనుకూలం. అదే సమయం ఉద్యోగానికి సైతం అనుకూలంగా వుంది.

పరిహారాలు:

★ ప్రతి గురువారం సాయిబాబా దేవాలయ సందర్శన.
★ శని, గురు హోమం, జపం, శాంతి జరిపించాలి.
★ డైమండ్ (11 సెంట్లు) ను ఎడమచేతి మధ్యవేలికి ధరించండి.
★ ఈశాన్యం, దక్షిణం తెగటం... అలాగే పెరగటం, వీధిశూల, పాయఖానాలుండటం... ఇవి ఏవీ మీ జాతకానికి సరిపడవు.
★ పగడం, పుష్యరాగం వంటివి చేతికి ధరించినట్లయితే మీకు ఇబ్బంది. అవి తీసెయ్యడం మంచిది.

★★★

పేరు: చామర్తి జయరామ్
పుట్టినతేది: 24 మే 1947
సమయం: ఉదయం 5.30 ని॥
జన్మస్థలం: మోర్త గ్రామం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
ప్రశ్న: 2001లో వాలంటరీగా రిటైర్ అయ్యాను. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాను. పరిష్కారం తెలపండి.

మీ జాతకానికి 2012 ఆగస్ట్ దాకా అర్ధాష్టమ శని ప్రభావం వలన ఆర్థికంగా సమస్యలు ఉంటాయి. అలాగే నడిచే దశ శుక్ర / శని (2011 నుండి 2014 వరకు). అది కూడా సహకరించదు. ఆర్థికంగా ఎదుగుదలకు మీరు పాటించాల్సిన పరిహారాలు...

★ శనివారం 'నవగ్రహ దేవాలయ' సందర్శన.
★ నీలం + పచ్చ కలిపి ఒక క్యారెట్ పైన కుడిచేతి మధ్యవేలికి ధరించాలి.
★ శని, గురు జపం చేయాలి.
★ 'పడమర' మీకు పనికిరాదు.
★ సొంత ఇల్లయినా, అద్దె ఇల్లయినా పడమర సరిపోదు.

★★★

పేరు: ఎ.రాజేందర్
పుట్టినతేది: 23-01-1978
సమయం: ఉదయం 4.30 ని॥
జన్మ స్థలం: సిద్ధిపేట్
చదువు: బీకాం,
వృత్తి: ప్రైవేట్ అకౌంటెంట్

ప్రశ్న: సంపాదన కనీస అవసరాలకే సరిపోతుంది. పని స్థిరత్వం లేదు. తరుచూ మారుచున్నాను. పని (జాబ్) స్థిరత్వం ఉండి అభివృద్ధి (సంపాదన) రావాలి. తగిన మార్గం సూచించగలరని నా ప్రార్థన.

2012 ఆగస్ట్ వరకు అర్ధాష్టమ శని వుంది. దానివలన ఈ రకమైన పరిస్థితులున్నాయి.

పరిహారలు:

★ ప్రతి బుధవారం దేవాలయ సందర్శన.
★ బుధజపం అవసరం (సంవత్సరానికి ఒకసారి అలా 2022 వరకు).
★ ఉత్తరముఖం పనికిరాదు.
★ ఎమరాల్డ్ పచ్చ ఉంటే తీసెయ్యండి.
★ వీలైతే కెంపు + పుష్యరాగం కలిపి (ఒక క్యారెట్ పైన్) కుడిచేతి వుంగరం వేలికి ధరించండి.
★ ఉత్తరంలో ఎంట్రెన్స్, ఎక్స్‌టెన్షన్, కట్, క్రాస్, షేప్‌లెస్, టాయిలెట్స్, వీధిశూల వీటిలో ఏవీ ఉన్నా కూడా మీకు కలిసిరాదు. ఒకవేళ ఉంటే సరైన మార్పులు చేయించండి.

★★★

నేను చాలాకాలంగా బయటకు వెళ్లి ఉద్యోగం చేయలేని పరిస్థితిలో నిరుద్యోగంతో ఉన్నాను. నేను చేయగలిగే సులువైన పార్ట్‌టైమ్ నాకు ఎప్పుడు వస్తుంది? ఆర్థిక సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయి? ఎప్పుడు వేరే ఇంటికి వెళ్లిపోయి స్వతంత్రంగా బతుకుతానా తెలుప గలరు.

– రాజేంద్ర, కరీంనగర్

మీరు ఈ క్రింది పరిహారాలు పాటించండి అంతా సర్దుకుంటుంది.

పరిహారాలు...

★ శనీశ్వరునికి తైలాభిషేకం.
★ నల్ల కుక్కకి రొట్టె పెట్టండి.
★ 'క్రీం అచ్యుతానంద గోవింద' అని, 'శ్రీరామ జయరామ, జయ జయ రామ' అని నిత్యం పారాయణ చేయండి.

★★★

ప్రస్తుతం నా ఆరోగ్య విషయము ఎలా ఉన్నది తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపగలరు.

– రాఘవేంద్ర, గుంటూరు

ప్రస్తుతం అష్టమశని నడుస్తున్నది. అంతేకాక శుక్రదశ కూడా ఏలుచున్నది. అందుకే కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి.

★ తూర్పు ముఖం పనికి రాదు.
★ కెంపు, డైమండ్ పనికి రాదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : .....
పుట్టిన తేదీ : .....
పుట్టిన సమయం : .....
పుట్టిన ఊరు (మండలం) : .....
ప్రశ్న : .....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, (Near) Ayappa Society, Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు,
ఫోన్: 8143383814.
www.padmajaastro.com

రాశిఫలం

23-2-2014 నుండి 1-3-2014

మేషం: అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం (చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ)

ఈ రాశివారు ప్రారంభంలో స్థిరమైన నిర్ణయాలు తీసుకొనలేరు. ఆది సోమ వారముల యందు అనవసర ప్రయాణములు ముఖ్యమైన పనులు వాయిదా పడును. వృత్తియందు నూతన అవకాశములు వస్తాయి. రావాలిసిన ధనం అందుతుంది. సేవకుల నుండి సహకారం లభిస్తుంది.

వృషభం: కృత్తిక 2, 3, 5 పా॥ రోహిణి 4వ పా॥ మృగశిర 1, 2 పా॥ (ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

ఈ వారం మీరు తీసుకున్న నిర్ణయాలు వాయిదా పడతాయి. వృత్తిరీత్యా మీరు చేసిన మార్పుల వలన అభివృద్ధి వస్తుంది. బుణ ప్రయత్నములు ఫలిస్తాయి. స్థిరాస్తుల ఆభివృద్ధి కొరకు చేయు ప్రయత్నములు వాయిదా పడతాయి. మంగళ, బుధ వారముల యందు అనవసర ప్రయాణము, మానసిక అశాంతి కలుగుతాయి.

మిథునం: మృగశిర 3, 4 పా॥ అర్ధ. పునర్వసు 1, 2, 3 పా॥ (కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

ఈ రాశి వార్కి ఈ వారం మనసుకు కష్టం కలిగించే సంఘటనలు జరుగుతాయి. అయిన వారి నుండి అవమానములు పొందుతారు. విద్యార్థులు పరీక్షల యందు సత్తృప్తికరమైన ఫలితములు సాధిస్తారు. వృత్తి రీత్యా ఆదాయం పెరిగినప్పటికీ ఖర్చులు మీరీ ఎక్కువ అగుట వలన ఋణములు చేయవలసివస్తుంది.

కర్కాటకం: పునర్వసు 4 పా॥ పుష్యమి. అశ్లేష (హీ, హూ, హే, హెూ, డా, డీ, డూ, డే, డో)

ఈ రాశి వార్కి వృత్తిరీత్యా ఇబ్బందులు కష్టములు ఎదుర్కోంటారు. చేయవలసిన పనులు సకాలంలో పూర్తికావు, మాతృవర్గం వారి నుండి సహకారం లభిస్తుంది. ఉద్యోగస్థులకు స్థాన చలనం వృత్తి యందు అభివృద్ధి కలుగుతాయి. స్త్రీలకు ఉద్యోగప్రయత్నములు ఫలిస్తాయి.

సింహం: మఖ, పుబ్బ, ఉత్తర 1 పా॥ (మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

ఈ రాశి వార్కి ఈ వారం ఖర్చులు మరీ ఎక్కువగా ఉంటాయి.మాట జారుట వలన కుటుంబంలో ఆశాంతి కలహములు వస్తాయి. బయటవారి భాద్యతలు నిర్వర్తించే విషయంలో సొంత వారిని ఆశ్రద్ధ చేస్తున్నారనే నింద వస్తుంది. తల్లీదండ్రులనుండి నుండి దూషణకు గురి అవుతారు.

కన్య: ఉత్తర 2, 3, 4 పా॥, హస్త చిత్త 1, 2 పా॥, (టో, పా, పీ, పూ, షా, ణా, ధా, పే, పో)

ఈ రాశి వార్కి ఈ వారం వృత్తిరీత్యా ఆధిక శ్రమ ఉంటుంది. ఇతరులు చేసిన తప్పులకు మీరు భాద్యత వహించి అధికారుల నుండి దూషణకు గురి అవుతారు. వృత్తిరిత్యా రావాలిసిన అభివృద్ధి ఆగిపోతుంది. బయట స్త్రీల పరిచయం వలన పేరు ప్రతిష్టలకు భంగం కలుగుతుంది.

తుల: చిత్త 3, 4 పా॥ స్వాతి, విశాఖ 1, 2, 3 పా॥ (రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

ఈ రాశి వార్కి ఈ వారం స్థలము లేదా గృహ మార్పులకు చేయు ప్రయత్నములు ఫలిస్తాయి. స్థిరాస్తులపై పెట్టుబడి పెడతారు. దూర ప్రాంతంలో మంచి ఉద్యోగం లభిస్తుంది. కళారంగంలో ఉన్నా వార్కి మంచి అవకాశములు వస్తాయి. ఆర్థిక పరిస్థితిలో అభివృద్ధి వస్తుంది.

వృశ్చికం: విశాఖ 4 పా॥, అనురాధ, జ్యేష్ట (తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

ఈ రాశి వార్కి ఈ వారం ప్రారంభంలో వృత్తి యందు అభివృద్ధి వస్తుంది. గృహంలో నూతన వస్తువులు సమకూరుతాయి. మీది కాని ధనం మీకు లభిస్తుంది. దీర్ఘకాలంగా మీకు రావాలసిన ధనంలేదా స్థిరాస్థి మీకు లభిస్తుంది. మి జీవిత భాగస్వామికి మంచి అభివృద్ధి అదృష్టం కలసి వస్తుంది.

ధనుస్సు: మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1 పా॥ (యే, యో, బా, బీ, భూ, ధా, భా, ధా, బే)

ఈ రాశివ వార్కి ఈవారం బంధు మిత్రుల నుండి అన్నదమ్ముల నుండి పూర్తిస్థాయి సహకారం లభిస్తుంది. వృత్తియందు ఆదాయం లభిస్తుంది. వృత్తంలో మీరు చేయాలి. అనుకున్న మార్పులు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం కలుగుతుంది. విద్యార్థులు పరీక్షల యందు మంచి ఫలితములు సాధిస్తారు.

మకరం: ఉత్తరాషాడ 2, 3, 4 పా॥, శ్రవణం, ధనిష్ట 1, 2 పా॥ (బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

ఈ రాశి వార్కి ఈ వారం చాలా శుభఫలితములు జరుగుతాయి. కుటుంబంలో జరగవలసిన శుభకార్యములు గురించి చురుకుగా ఏర్పాట్లు చేస్తారు. ఆధిక శ్రమ ఉంటుంది. ఋణములు వసూలు అవుతాయి. కొర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వృత్తియందు అభివృద్ధి వస్తుంది.

కుంభం: ధనిష్ట 3, 4 పా॥ శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా॥ (గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

ఈ రాశి వారు ఈవారం కొన్ని ఆదనపు బాద్యతలు స్వీకరించవలసివస్తుంది. వృత్తియందు మార్పు తప్పనిసరిగా వస్తుంది. పరిశోధన రంగంలో ఉన్న వార్కి విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుంది. నూతన విషయాలు తెలుసుకొవాలి అనే మీ ప్రయత్నం ఫలిస్తుంది. స్థిరాస్తులపై ఆదాయం లభిస్తుంది.

మీనం: పూర్వాభాద్ర 4 పా॥, ఉత్తరాభాద్ర, రేవతి (దీ, దూ, శ్యాం, ఝా, ధా, దే, దో, చా, చీ)

ఈరాశి వార్కి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. అయిన వారి నుండి మాటపడవలసి వస్తుంది. భార్య లేదా భర్త ఆరోగ్యం కొరకు వైద్యులను సంప్రదించవలసివస్తుంది. వృత్తియందు అభివృద్ధి కి మీరు చేయుచున్న ప్రయత్నములు వాయిదా పడతాయి. గృహంలో వాతావరణం మీకు అసహనమును కలిగిస్తుంది.

మాటలతో కూడిన హృదయం లేని ప్రార్థన కంటే, మాటలు లేకుండా హృదయంతో చేసే ప్రార్థనే గొప్పది -గాంధీజీ